

సిరి దిన పత్రికలో ప్రచురితమైన అతనే ఒక సైన్యం శీర్షికసౌ వచ్చిన వార్తకు కలెక్టర్ ఫిదా అయ్యారు... సోమవారం తన చాంబర్లోని పలువురు సహచర జర్నలిస్ట్ లతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ కు వార్త క్లిప్పింగ్(ఫ్రేమ్)ను అందించడం జరిగింది. జిల్లాలో గల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.

### బీఆర్ఎస్ హయాంలో
## గ్రామాల్లో వెలుగులు

- కాంగ్రెస్ హయాంలో చీకట్లు
- కేసీఆర్ అభివృద్ధి చేయలేదంటే ప్రజలు తరిమి కొడతారు
- కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

13

తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, జులై 1, 2025 | సంపుటి-1 సంచిక-201 పేజీలు-14
The Largest Readers Local Digital Daily



# బతుకులు బుగ్గిపాలు!

### ఉలిక్కిపడ్డ పాశమైలారం

## కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

- సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు
- పేలుడు ధాటికి వంద మీటర్లు ఎగిరిపడ్డ కార్మికులు
- కుప్పకూలిన మూడంతస్తుల భవనం
- శిథిలాల కింద కార్మికుల మృత్యుఘోష
- శిథిలాల తొలగింపులో రెస్క్యూ టీం
- ఫ్యాక్టరీ వద్ద బాధితుల కన్నీటి రోధన
- ప్రమాద ఘటనపై మంత్రుల ఆరా
- సమగ్ర దర్యాప్తుకు ఆదేశం
- నేడు సీఎం పర్యటన
- బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్న మంత్రులు

### 19 మంది కార్మికులు మృతి
### మరో 35 మందికి తీవ్ర గాయాలు

కాయకష్టం చేసుకునే కార్మికుల బతుకులు అగ్నికి ఆహుతయ్యాయి..ఎప్పటిలాగే పని చేసుకోవడానికి వెళ్ళిన వారికి అదే చివరి రోజని అనుకోలేదు..తమపాలిట యమపాశంలా కంపెనీ మారనుందని వారికి తెలియదు....భారీ పేలుడు రూపంలో 19 మంది కార్మికుల బతుకు చిధ్రం అవుతుందని ఊహించలేదు... సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పాశమైలారం సిగాచి కెమికల్స్ ఫ్యాక్టరీలో సోమవారం భారీ పేలుడు కారణంగా భారీ విధ్వంసం జరిగింది.. సోమవారం రాత్రి వరకు అందిన సమాచారం మేరకు 19 మంది మృత్యువాత పడ్డారు. మరో 35 మంది వరకు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఇంకా శిథిలాల తొలగింపు కార్యక్రమం నడుస్తుంది..చివరికి శవాలను గుర్తు పట్టేందుకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించే దుస్థితి ఏర్పడింది. పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కుప్పకూలడంతో అందులో పనిచేస్తున్న పలువురు కార్మికులు శిథిలాల కింద నలిగి పోయారు. శిథిలాలను వెలికి తీస్తే ఎంతమంది మృత్యువాత పడ్డారో స్పష్టమవుతోంది. ఫ్యాక్టరీలో పేలింది రియాక్టరా లేక ఎయిర్ డ్రయ్యరా అనేది నిపుణులు తేల్చాల్సి ఉంది. పేలుడు శబ్దం సుమారు మూడు కిలోమీటర్ల వరకు వినిపించిందంటే ప్రమాదం ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఈ ఘటన కార్మికుల జీవితాలకు మాయని మచ్చగానే మిగుల్చుతుంది.

(ప్రత్యేక ప్రతినిధి, సంగారెడ్డి ప్రతినిధి, పటాన్ చెరు-సిరిన్యూస్)







2,3,4,5,6లో..

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం





- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలి
- ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది
- మంత్రి దామోదర రాజనర్సింహ
- పాశమైలారం దుర్ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి ప్రతినిధి, సిరి న్యూస్: పాశమైలారం దుర్ఘటనలో గాయపడి ధృవ, ప్రణామ్ హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. బాధిత పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు మంత్రికి వివరించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఇందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని డాక్టర్లకు మంత్రి సూచించారు. ట్రీట్‌మెంట్‌లో ఎటువంటి కాంప్రమైజ్ ఉండొద్దని ఆదేశించారు. బాధితుల ఆరోగ్యం కుదుటపడే వరకూ హాస్పిటల్స్‌లోనే ఉండి వారికి అవసరమైన వైద్య సహాయక సేవలు అందించాలని జిల్లా డీఎంహెచ్‌వోను, ఇతర మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లను మంత్రి ఆదేశించారు. చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను హాస్పిటల్ వద్ద మంత్రి పరామర్శించి, వారిని ఓదార్చారు. జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వారికి మంత్రి భరోసానిచ్చారు. చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. ఈ దుర్ఘటనలో గాయపడిన, మృతి చెందిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.





- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
- పరిశ్రమల శాఖ అధికారుల ద్వారా విచారణ
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్
- పాశ మైలారం సిగాచి పరిశ్రమను సందర్శించిన మంత్రి గడ్డం వివేక్

## మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు

# మెరుగైన ఎక్స్‌గ్రేషియా



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన ప్రమాద స్థలాన్ని రాష్ట్ర కార్మిక శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రియాక్టర్ పేలుడు వల్ల కాదు, ఎయిర్ ఫైర్ సిస్టమ్‌లో ప్రెషర్ వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇప్పటికే పరిశ్రమల శాఖ అధికారుల ద్వారా విచారణ ప్రారంభమైంది అని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున మెరుగైన ఎక్స్‌గ్రేషియా (సహాయ నిధి) అందించడంతో పాటు క్షతగాత్రులకు ఉత్తమ వైద్య సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ తరహా ఘటనలు మళ్లీ జరగకుండా పరిశ్రమల్లో అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలుచేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రమాద స్థలంలో మంత్రి జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులు, వైద్య శాఖను ఆదేశించారు.





సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలడంతో 19 మంది మృతి చెందారు. కంపెనీలో సోమవారం 150 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పేలుడు శబ్దం మూడు కిలోమీటర్ల వరకు వినిపించినట్లు స్థానికులు చెప్పారు. భారీగా పేలుడు సంభవించడంతో వంద మీటర్ల దూరంలో కార్మికులు ఎగిరిపడినట్లు చెప్పారు. ఉధృతంగా మంటలు చెలరేగడంతో కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. దీంతో ఆరుగురు సజీవ దహనం కాగా మరో పది మంది చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, రెస్క్యూ టీం, ఫైరింజన్లు చేరుకొని మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. గంటల కొద్దీ మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది విశ్వప్రయత్నం చేశారు. రియాక్టర్ పేలుడు ధాటికి మూడంతస్థుల భవనం కుప్పకూలి పోవడంతో అక్కడే పని చేస్తున్న కొంత మంది కార్మికులు శిథిలాల కింద నలిగిపోయారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా బృందాలు శిథిలాల తొలగింపు చేపట్టాయి. శిథిలాల కింద నలుగురి మృత దేహాలను వెలికి తీశారు.

(ప్రత్యేక ప్రతినిధి, సంగారెడ్డి ప్రతినిధి, పటాన్ చెరు-సిరిన్యూస్)







# బతుకులు బుగ్గిపాలు!

- కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు
- 19 మంది కార్మికులు మృతి
- మరో 35 మందికి తీవ్ర గాయాలు
- ఉలిక్కిపడ్డ పాశమైలారం
- సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు
- పేలుడు ధాటికి వంద మీటర్లు ఎగిరిపడ్డ కార్మికులు
- కుప్పకూలిన మూడంతస్తుల భవనం
- శిథిలాల కింద కార్మికుల మృత్యుఘోష
- శిథిలాల తొలగింపులో రెస్క్యూ టీం
- ఫ్యాక్టరీ వద్ద బాధితుల కన్నీటి రోధన
- ప్రమాద ఘటనపై మంత్రుల ఆరా
- సమగ్ర దర్యాప్తుకు ఆదేశం
- నేడు సీఎం పర్యటన
- బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్న మంత్రులు



## ఉలిక్కిపడ్డ పాశమైలారం...

సిగాచి కంపెనీలో పేలుడు సంభవించడంతో ఒక్కసారిగా పాశమైలారంవాసులు ఉలిక్కిపడ్డారు. ఏదైనా భూకంపం వస్తుందేమోనని భయాందోళనకు గురయ్యారు. పేలుడు శబ్దం మూడు కిలోమీటర్ల మేర వినిపించిందంటే తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రమాదం జరిగినట్లు తెలియగానే పరిశ్రమలో విధులకు వచ్చిన వారి కుటుంబీకులు పరిశ్రమ వద్దకు రోధిస్తూ వచ్చారు. కంపెనీలోని కార్మికుల ఫోన్లు చేస్తే స్విచ్చాఫ్ రావడంతో కార్మిక కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. పాశమైలారం తదితర ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజన్ లు వచ్చి మంటలను ఆర్పేందుకు శ్రమించాయి. ఎన్‌డీఆర్ఎస్, ఎస్‌డీఆర్ఎస్, హైడ్రాతో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. రెస్క్యూ టీమ్ శిథిలాలను తొలగించేందుకు శ్రమిస్తున్నారు.

## బాధితుల ఆగ్రహం..

సిగాచి కంపనీలో భారీ పేలుడు వల్ల తమ కుటుంబ సభ్యుల జాడ తెలియక, వారు ఎమయ్యారోనని బాధిత కుటుంబీకులు కంపెనీ వద్ద తీవ్ర ఆందోళనకు దిగారు. ఉదయం నుండి ఫ్యాక్టరీ వద్దనే పడిగాపులు పడుతూ అక్కడ ఏర్పాటు చేసిన సెల్‌లో తమవారి పేర్లను రాసివ్వడం జరిగింది. అయితే సాయంత్రం అవుతున్నా తమవారి ఆచూకి తెలియకపోవడంతో బాధిత కుటుంబాలు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు వారిని అదుపు చేస్తూ శాంతింపజేయడానికి ప్రయత్నించారు. కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ కుటుంబాల జాడ తెలియకుండా పోయిందని, వారు బతికి ఉన్నారా లేదా అనే సమాచారం కూడా తెలియడం లేదని అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు నచ్చజెప్పి బాధితులను శాంతింపజేశారు.

## అర్ధరాత్రి వరకు శిథిలాల తొలగింపు..?

సిగాచి కంపెనీలో జరిగిన పేలుడులో 19 మంది కార్మికులు మృతి చెందగా మరో 35 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కుప్పకూలిపోవడంతో అక్కడే పనిచేస్తున్న కార్మికులు శిథిలాల కింద ఉండిపోయినట్లు అధికారులు చెప్పారు. మధ్యాహ్నం వరకు మంటలను ఆర్పివేసి శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ టీం విశ్వప్రయత్నం చేస్తోంది. గంటల తరబడి శ్రమిస్తున్నా ఇంకా శిథిలాలను తొలగించే పనిలోనే ఉన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రత్యేకంగా జనరేటర్లను తీసుకొచ్చి విద్యుత్ సరఫరా కొనసాగించి శిథిలాల తొలగింపు కార్యక్రమం చేపడుతున్నారు. పూర్తి స్థాయిలో శిథిలాలను తొలగిస్తే తప్ప కార్మికుల జాడ తెలిసే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

## నిగ్గు తేల్చేందుకు ఫోరెన్సిక్ బృందం...

పాశమైలారం సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో భారీ విస్ఫోటనం విషయంలో ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ప్రత్యేక బృందాల ద్వారా అధికారులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. మరోవైపు కంపెనీలో జరిగిన పేలుడుపై నిగ్గు తేల్చేందుకు ఫోరెన్సిక్ నిపుణులు హైదరాబాద్ నుండి వచ్చారు. వారు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి పేలుడుకు గల కారణాలను వెల్లడించనున్నారు. కొందరు నిపుణులు చెబుతున్న దానిబట్టి డ్రయర్ యూనిట్‌లో తీవ్ర ఒత్తడి వల్ల పేలుడు జరిగివుంటుందని భావిస్తున్నారు.

## ఆనవాళ్ళు చిక్క లేదు...

సిగాచి కంపెనీలో భారీ పేలుడు వల్ల కార్మికులతో పాటు కార్యాలయ సామాగ్రి, రికార్డులు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో కంపెనీలో ఎవరు విధులు నిర్వర్తిస్తున్నారో తెలిపే రికార్డులు దగ్ధం కావడంతో ఎంత మంది కార్మికులు ఉన్నారనే సమాచారం తెలియడం లేదు. అంతేగాకుండా ఈ దుర్ఘటనలో కార్మికుల వివరాలు తెలిసిన హెచ్‌ఆర్ మేనేజర్, వైస్ ప్రెసిడెంట్ సైతం మృతి చెందినట్లు విశ్వసనీయ సమాచారం.

## మంత్రి దామోదర ప్రత్యేక పర్యవేక్షణ...

సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో ప్రమాదం విషయం తెలుసుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ్మ, కలెక్టర్ ప్రావీణ, జిల్లా ఎస్పీ ఉదయం నుండి ప్రమాద ఘటనపై పర్యవేక్షణ చేస్తున్నారు. గాయపడ్డిన కార్మికులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా సాయంత్రం కూడా మంత్రి దామోదర ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు అందించారు.








# మృత్యుఘోష...

- పాశమైలారంలో.. పేలిన రియాక్టర్
- 19 మంది కార్మికులు మృతి.. 35 మందికి గాయాలు..
- సహాయక చర్యలు చేపట్టిన సిబ్బంది..















# ఆలస్యంగా సహాయక చర్యలు





- **ఇది ప్రభుత్వ వైఫల్యమే..**
- **అగ్ని ప్రమాద ఘటన స్థలిని సందర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**సంగారెడ్డి ప్రతినిధి, సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలిని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఇతర నాయకులతో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో మాట్లాడి అందిస్తున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఘటన జరిగి ఐదు గంటలు గడుస్తున్నా సహాయక చర్యలు అందించడంలో, కుటుంబ సభ్యులకు వివరాలు తెలపడంలో వైఫల్యం అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇంత పెద్ద పేలుడు జరిగి 19 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగే సమయంలో కంపెనీలో మొత్తం 140 మంది పని చేస్తున్నట్లు తెలుస్తున్నది. మొత్తం నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలింది. 19 మంది మృతి చెందగా, దాదాపు 26 మందిని పలు ఆసుపత్రులకు తరలించారు. మిగతా వారి పరిస్థితి తెలియరావడం లేదు. ఎంత మంది బయటికి రాగలిగారు అనేది అర్థం కాని పరిస్థితి అన్నారు. కుటుంబ సభ్యులు వచ్చి ఆందోళన చెందుతున్నారు. తమవారి జాడ చెప్పాలని అధికారులను వేడుకుంటున్నారు. కుటుంబ సభ్యులకు వివరాలు తెలిపే ప్రయత్నం చేయాలని కలెక్టర్, ఎస్పీ ని కలిసి చెప్పాను. ఏడాదిలో మూడో సంఘటన జరగటం దురదృష్టకరం, ప్రభుత్వం నిర్లక్ష్యం ఉంది. సేఫ్టీ మెజర్స్ తీసుకోవడంలో ఫెయిల్, దీనిపై పూర్తి స్థాయి విచారణ జరపాలి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే కాపాడే విధంగా చర్యలు రూపొందించాలి. చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, క్షతగాత్రులకు మంచి వైద్యం అందించి 50లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.




## పాశమైలారం ప్రమాదంపై.. సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాదం పై ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు అక్కడున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్న సహాయక చర్యలపై ముఖ్యమంత్రి డీజీపీ, సీఎస్తో సమీక్ష నిర్వహించారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం తరఫున ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సీఎస్ రామకృష్ణారావు అధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ సీఎస్, లేబర్ డిపార్టుమెంట్ పీఎస్, హెల్త్ సెక్రెటరీ, ఫైర్సర్వీసెస్ అడిషనల్ డీజీరని ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సిఫారసు చేసే బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. రేపు ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశమైలారంలో ప్రమాదం జరిగిన ఘటన స్థలానికి వెళుతారు.



# యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం

- మృతులకు కోటి రూపాయల పరిహారం, ఉద్యోగం కల్పించాలి
- ప్రతి పరిశ్రమను నిరంతరం తనిఖీ చేయాలి
- తూతు మంత్రంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు
- గాయపడ్డ వారికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలి
- పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అధికారులతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరువు, జూన్ 30 (సిరి న్యూస్) :** యాజమాన్యం నిర్లక్ష్యం.. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారుల తూతూ మంత్రంగా చేపట్టే తనిఖీల మూలంగానే సిగాచి పరిశ్రమ ఘటన చోటు చేసుకుందని, పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆరోపించారు. సంఘటన స్థలం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఆయన పేలుడులో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పటాన్ చెరువు నియోజకవర్గ పాశమైలారం పారిశ్రామిక వాడలో గల సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం రియాక్టర్ పేలుడు జరిగిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే జిఎంఆర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డిఐజి ఇక్బాల్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకాజ్ తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. ఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పరిశ్రమ నడిపిస్తున్న సిగాచి యాజమాన్యం ఎప్పుడు కూడా కార్మికుల భద్రత కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో మృతి చెందారని గుర్తు చేశారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన పరిశ్రమల తనిఖీల విభాగం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల భద్రతను గాలికి వదిలేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ప్రమాద సంఘటన జరిగినప్పటికిని యాజమాన్యం గుణపాఠం నేర్చుకోకుండా తిరిగి భద్రతా ప్రమాణాలు పాటించకుండా పరిశ్రమలు నడిపిస్తూ కార్మికుల పాలిట యమపాశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, ఘటనకు కారకులైన యాజమాన్యం, నిర్లక్ష్యం వహించిన పరిశ్రమ విభాగం అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.





## ప్రమాద ఘటన బాధాకరం

- ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు..
- నీలం మధు ముదిరాజ్..

పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సంభవించిన ప్రమాదం బాధాకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం మంత్రులు దామోదర రాజ నరసింహ, వివేక్ వెంకట స్వామి, జిల్లా అధికారుల వెంట ప్రమాద స్థలాన్ని పరిశీలించడంతో పాటు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదం సంభవించిన వెంటనే అప్రమత్తం అయిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారని వివరించారు. గాయపడిన 26 మందికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అవసరమైతే మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలకు తరలించే విధంగా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదం దురదృష్టకరమని, ప్రమాద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పటాన్చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

- అధికారులను ఆదేశించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే హుటాహుటిన ఘటన స్థలానికి
- సహాయక చర్యలపై మానిటరింగ్ చేసిన కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :** ఇస్నాపూర్ మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీలో సోమవారం జరిగిన భారీ అగ్ని ప్రమాద స్థలాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంఘటనను స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చేపట్టిన సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. గాయపడిన కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశించారు. తక్షణ సహాయం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలు అవసరమైన సమాచార కోసం 08455-276155 నెంబర్‌కు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వంతరపున ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదానికి గల కారణాలపై పరిశ్రమల శాఖ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా పరిశీలన చేపట్టి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, కార్మిక శాఖ, పోలీస్ శాఖ, వైద్యశాఖ, రెవెన్యూ, వివిధ సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి




- పిల్లలను పనిలో పెట్టుకుంటే యజమానులపై కేసులు
- ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్ ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్)** : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలకు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లి దండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించాలన్నారు. పిల్లలు అనాథలైతే కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియపై దృష్టి సరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేసి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జులై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాలకార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హోటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. డీడబ్ల్యూఓ హైమావతి, మెదక్ ఆర్డీవో రమాదేవి, డీపీఓ సురేష్ బాబు, చైల్ద్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉప్పలయ్య, తూప్రాన్ రెవిన్యూ శాఖా అధికారి జ్ఞానజ్యోతి డీసీపీఓ కరుణశ్రీ, లేబర్ డిపార్ట్మెంట్ సత్యంధ్ర ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంకులో చోరీకి పాల్పడ్డ దుండగులు



**వెల్దుర్తి, జూన్ 30 (సిరి న్యూస్)** : వెల్దుర్తి పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ లో చోరీకి ప్రయత్నించిన ఘటన సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు వెలుగు చూసింది. దుండగులు బ్యాంకు ప్రహరీ గోడ దూకి బ్యాంకు వెనుక వైపు గోడకు కన్నం వేసి బ్యాంకులోకి ప్రవేశించారు. స్ట్రాంగ్ రూమ్ లోకి ప్రవేశించే క్రమంలో బ్యాంకులో ఉన్న ఎమర్జెన్సీ అలారం మోగడం వలన ఫలితం లేకపోవడంతో దుండగులు అక్కడి నుండి పారిపోయారు. అలారం మోగడంతో స్థానికులు సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,సిఐ రంగా కృష్ణ అప్రమత్తమై ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులో ఎలాంటి నగదు, వస్తువులు పోలేదని బ్యాంక్ సిబ్బంది తెలిపారు.

# సబ్ స్టేషన్‌తో రైతులకు మేలు

- సబ్ స్టేషన్‌కు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



**కౌడిపల్లి జూన్ 30 (సిరి న్యూస్)** : మండల పరిధిలోని మహమ్మద్ నగర్ కొత్త గేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న 32/ 11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి నర్సాపూర్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ గ్రామ మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి గ్రామస్తులు సునీత రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ నూతన సబ్ స్టేషన్ తో పరిసర గ్రామాలకు రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వ బీఆర్ఎస్ హయంలోనే కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేయించడం జరిగిందన్నారు. కొత్త సబ్ స్టేషన్ తో లో వోల్టేజి సమస్యలు తీరుతాయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్, bఅమర్సింగ్, bనాయకులు నవీన్ కుమార్ గుప్తా ,ప్రవీణ్ కుమార్ కిషోర్ గౌడ్, మనోహర్ రెడ్డి,రవి, పోల నవీన్ కుమార్, మంగళపర్తి సందీప్ కుమార్, వెంకన్న, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామంలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమం

- గ్రామంలో కుల, మత, వేదాలు ఉండకూడదు
- చేగుంట ఎస్ఐ 2 బిక్య నాయక్, ఆర్ఐ సంతోష్ కుమార్



**చేగుంట, జూన్ 30 (సిరి న్యూస్)** : చేగుంట మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో సోమవారం, చేగుంట ఎస్సై 2 బిక్య నాయక్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో, సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమన్ని, గ్రామ చవిడి వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఎస్సీ, ఎస్టి, బీసీ, ఇతర కులాల మధ్య, తేడాలు, బెదాలు, రాకూడదన్నారు, చాయి హోటల్ లో ఓకే గ్లాస్ విధానం ఉండాలని, గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలో దైవదర్శనానికి వచ్చే, ఎస్సీ, ఎస్టీ, చెందిన కులస్తులను అడ్డుకోకూడదన్నారు. ఎవరైనా కులం పేరుతో దూషించిన,దేవుని గుడిలోనికి రాకుండా అడ్డుపడిన,వారి పైన ఎస్సీ, ఎస్టీ అట్రాస్టిట్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, ఒకే గ్రామంలో

నివసించే ప్రజలందరూ ఉమ్మడి ప్రాంత ప్రజలుగా, కుల, మత, భేదాలు లేకుండా, జీవించాలని సూచించా రు, ధర్మం, స్వేచ్ఛ, అభ్యున్నతి, అనేది సమాజంలోని నివసించే ప్రతి ఒక్కరికి పౌర హక్కులు కలిగి ఉన్నాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ 2,బిక్య నాయక్, ఆర్ఐ సంతోష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎస్సీ హాస్టల్, వార్డెన్ రమేష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, కానిస్టేబుల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులతో టిఫిన్ చేసిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు

**రామయంపేట, జూన్ 30 (సిరి న్యూస్)** : రామయంపేట పట్టణంలోని ఓ స్థానిక హోటల్లో స్థానికులతో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు టిఫిన్ చేయడం జరిగింది. స్థానిక హోటల్ పూరి టిఫిన్లకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ హోటల్ లో ఎమ్మెల్యే రోహిత్ రావుతోపాటు అధికారులు టిఫిన్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అందరిలో కలుపుగోలుగా ఉండడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# బస్సు ఆటో ఢీ .. ఇద్దరు మృతి



**మెదక్ ప్రతినిది, జూన్ 30 (సిరి న్యూస్)** : మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి శివారులో గల నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎదుట సోమవారం నాడు ఆర్టీసీ బస్సు ఆటో ఢీ కొన్న ఘటనలో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మెదక్ నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు కొల్చారం వైపు నుండి మెదక్ వస్తున్న ఆటో ఢీ కొట్టింది. ఆటోలో కేవలం డ్రైవర్ తో పాటు మరొక్కరు మాత్రమే ఉండగా వారిద్దరూ సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతులు శ్రీకాంత్, నరేష్ లుగా గుర్తించి వారి బంధువులకు సమాచారం ఇచ్చి పోస్ట్ మార్టంకు పంపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

# పత్రికా స్వేచ్ఛను హరిస్తే సహించే ప్రసక్తే లేదు



- టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
- డీజీ శ్రీనివాస శర్మ

**రామయంపేట, జూన్ 30 (సిరి న్యూస్)** : పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా దాడులు చేస్తే ఊరుకునేది లేదని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి.శ్రీనివాస శర్మ అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం జర్నలిస్టు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మహా టీవీ ఛానల్ పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి చేసి, ధ్వంసం చేయడానికి నిరసిస్తూ నిరసన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద దాడికి నిరసనగా ఆందోళన చేపట్టారు. మీడియా జోలికి వస్తే ఖబర్దార్ ఖబర్దార్.. టిఆర్ఎస్ గుండాలను అరెస్టు చేయాలంటూ పెద్దపెట్టిన నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన జర్నలిస్టులు తహశీల్దార్ రజనీకుమారికి వినతిపత్రం సమర్పించారు. మహా టీవీ ఛానల్ పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకుల పై హత్య నేరం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించారు. మహా టీవీ కార్యాలయంపై దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుచ్చేర్యాలకు పాల్పడితే ఊరుకునేది లేదని శ్రీనివాస శర్మ హెచ్చరించారు. జర్నలిస్టు జేఏసీ మండల అధ్యక్షులు బసన్నపల్లి మల్లేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు మద్దెల సత్యం మాట్లాడుతూ మీడియాపై దాడులు సహించరానివని పేర్కొన్నారు. మహా టీవీ కార్యాలయం దాడి చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులnu వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జేఏసీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పటేరి రాము, జర్నలిస్టులు చంద్రపు అమరేందర్ రెడ్డి, పాతూరి రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కర్రె నరేందర్, రామారపు యాదగిరి, తుజాల శ్రీనివాస్ గౌడ్, రామచంద్రారెడ్డి, సార్గూ నర్సింలు, శ్రీరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు..



# సారూ మా సమస్యలు పరిష్కరించండి

- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన జర్నలిస్ట్ భువన్



**మెదక్ ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :**
సార్ మా జర్నలిస్టు కాలనీలో వర్షాకాలం కారణంగా దారులు మొత్తం బురదమయం కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని సోమవారం ప్రజావాణిలో జర్నలిస్టు భువన్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా భువన్ మాట్లా డుతూ... జర్నలిస్టు కాలనీలోని వర్షం కారణంగా నీరు నిలిచిపోయిన దారుల లో మట్టితో తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని కోరారు. కాలనీలో నివాసముంటున్న వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి పెండింగ్‌లో ఉన్న పట్టాలు రాని జర్నలిస్టులకు వెంటనే పట్టాలు అందజేయాలని కోరినట్లు తెలిపారు.

# వృద్ధులాలి మెడలో బంగారు నగల అపహరణ

- మహిళా దొంగను చితకబాది దేహశుద్ధి చెసిన స్థానికులు



**టేక్మాల్ జూన్ 30 (సిరి న్యూస్) :** గ్రామంలో ఓ వృద్ధులాలి మెడలో నుంచి బంగారు గుండెను దొంగలించిన సంఘటన టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో చోటు చేసుకుంది..వివరాల్లోకి వెళితే ఈ విధంగా ఉన్నాయి... గ్రామానికి చెందిన గంగమ్మల బూదెమ్మ అనే వృద్ధురాలు ఇంట్లో పడుకొని ఉండగా నారాయణఖేడ్ మండలం, హనుమంతురావుపేట గ్రామానికి చెందిన సునంద అనే మహిళ ఇంట్లోకి చొరబడి బూదంబ మెడలో ఉన్న బంగారు గుండెను లాక్కొనగా అవి రాకపోవడంతో చేతిలో ఉన్న బ్లేడుతో కోసి పరారయింది. వృద్ధురాలు బూదమ్మ లబోదిబోమంటూ అరుపులు కేకలతో ఆ మహిళను వెంబడించి బస్సు ఎక్కిన మహిళను కిందకు దించింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మహిళా దొంగను చితకబాది దేహ శుద్ధి చేశారు. ఆమె అపహరించిన గుండ్లను సెల్ ఫోన్ ను , ఆధార్ కార్డును లాక్కొని పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు పోలిసులు తెలిపారు.



# నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



- టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు వెల్లడి

**రామాయంపేట జూన్ 30 (సిరి న్యూస్)** : రామాయంపేట పట్టణం లో మంగళవారం రోజున 7.5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహితరావ్ శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు..బస్సు స్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 100.00 లక్షలతో శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే ఉప్పరి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎనిమిది లక్షలు, 5వ వార్డులో hp petrol pump ప్రక్కన మురికి కాలువలు మరియు cc road నిర్మాణానికి 50.00 లక్షలు, 5వ వార్డు రెడ్డి కాలనీ లో మురికి కాలువలు మరియు cc road నిర్మాణానికి 100.00 లక్షలు, అదే 5వ వార్డు రెడ్డి కాలనీ లో పంచముఖి హనుమాన్ ఆలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఐదు లక్షలు, పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 8 లక్షలు, మల్లన్న ఆలయం వద్ద యాదవ సంఘము కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి .10.00 లక్షలు.. 5వ వార్డులో మంజీర స్కూల్ వద్ద మురికి కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణానికి 100.00 లక్షలు. రజక సంఘం వద్ద (సిద్దిపేట రోడ్)కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 8.00 లక్షలు, 1వ వార్డు లో మురికి కాలువలు సీసీ రోడ్డు నిర్మాణానికి 70.00 లక్షలు, ఇందిరమ్మ విగ్రహం నుండి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు మురికి కాలువలు సీసీ రోడ్డు నిర్మాణానికి 100.00 లక్షలు, 1వ వార్డు లో స్కూల్ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపనకు ఎనిమిది లక్షలు,(మాదిగ వాడ). 1వ వార్డు లో పోచమ్మ ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి (మాల వాడ).8.00 లక్షలు మార్కండేయ మందిరం (పద్మశాలి సంఘం) వద్ద షెడ్ నిర్మాణం కోసం 5.00 లక్షలు,. మున్నూరు కాపు సంఘం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన.8.00 లక్షలు కేటాయించడం జరిగిందని, ఈ పనులన్నింటికీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిగిన అభివృద్ధి పనులన్నీ రెండు మూడు రోజుల్లో ప్రారంభమౌతాయన్నారు...

# అంతర్జాతీయ టీఈఈపీ తైవాన్ ఇంటర్న్‌షిప్‌కు అనంతరావు ఎంపిక



- బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థి
- అభినందనలు తెలిపిన కళాశాల బృందం

**నర్సాపూర్, జూన్ 30 (సిరి న్యూస్) :** తైవాన్ దేశంలోని నేషనల్ చెంగ్ కుంగ్ విశ్వ విద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ టీ ఇ ఇ పి తైవాన్ ఇంటర్న్‌షిప్‌కు బి వి రాజు సాంకేతిక విద్యా సంస్థలో చదువుతున్న కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థి కె. అనంతరావు ఎంపికైనట్లు బి వి రాజు సాంకేతిక విద్య సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు విద్యార్థి శ్రీ అనంతరావు తన ఇంటర్న్‌షిప్ సమయంలో "రేడియేటివ్ కూలింగ్ మెటీరియల్స్, ఉత్ప్రేరకము కార్బన్ డయాక్సైడ్ సెపరేషన్పొరల పై దృష్టి సాదించిన అధునా తన పరిశోధన ప్రాజెక్టులలో" పాల్గొంటారు. ఇంటర్న్‌షిప్ జూలై 1, తేది నుండి సెప్టెంబర్ 30, వరకు ఇంజనీరింగ్ సైన్స్ విభాగంలో జరుగుతుంది నెలవారీ స్టయిఫండ్ వేతనం క్రింద NT$15,000 ఇవ్వబడుతున్నది అని తెలియపరిచారు.. శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె. వి. విష్ణు రాజు వైస్ చైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్ సెక్రటరీ శ్రీ ఆదిత్య విసం విద్యార్థి శ్రీ అనంతరావు అభినందించారు. సంస్థల చైర్మన్ శ్రీ విష్ణు రాజు మాట్లాడుతూ సంప్రదాయ కోర్సెస్ అయన కెమికల్ మెకానికల్ సివిల్ ఎలక్ట్రికల్ వంటి కోర్సులకు తమ కళాశాలలో ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇటువంటి మంచి అవకాశాలు తమ కళాశాలకు వస్తున్నాయని అన్ని కోర్సులకు తమ కళాశాలలో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మంచిగా కస్టపడి పనిచేసేటటువంటీ అధ్యాపక బృందం వలన ఇది సాధ్యపడిందని చెప్పారు. ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ దృడాక్టర్ లక్ష్మి ప్రసాద్ రీసెర్చ్ డీన్ డాక్టర్ రాజు ఎడ్ల, కెమికల్ ఇంజనీరింగ్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ బానూ రాధిక, అన్ని విభాగాల అధిపతులు, GSAC-Team, కెమికల్ ఇంజనీరింగ్ ఫాకల్టీ, అన్ని విభాగాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అనంతరావు విజయానికి హృదయపూర్వక అభినందనలు చెప్పారు అంతర్జాతీయ పరిశోధనా ప్రయత్నాలలో గొప్ప విజయాన్ని సాధించాలని తమ ఆశాభావాన్ని తెలియపరిచారు. ఇంజనీరింగ్ కాలేజీ మేనేజర్ శ్రీ బాపిరాజు అసిస్టెంట్ మేనేజర్ సురేష్ డీజీఎం శ్రీ కాంతరావు పాల్గొని అభినందలు తెలియపరిచారు

# ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ

**చిన్నశంకరంపేట, జూన్ 30 (సిరి న్యూస్)** :మండలంలోని సంగాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు అంబాజీపేట గ్రామానికి చెందిన బైండ్ల రాజ్ కుమార్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు అర్హత కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన స్వేచ్ఛ వాతావరణం విద్యార్థి కేంద్రీకృత బోధన ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు మాత్రం లేనందుకు పేద విద్యార్థుల కుటుంబాలు ఇబ్బందులు పడకుండా ఉండటం కోసం తన వంతుగా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయాలని అనుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలకు చేరాలని సమాజంలో మీ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని తెలియజేశారు. మదుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ఎంచుకున్నందుకు రాజ్ కుమార్ కు విద్యార్థుల తల్లిదండ్రులనుండి పాఠశాల తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి అని కోరుకుంటున్న. ఈ కార్యక్రమంలో మదూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీన్ ఉపాధ్యాయులు , మహేష్ నగరాణి గ్రామ పెద్దలు బాలా గౌడ్ గంగాధర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్

- డీఈవో రాధాకృష్ణ



**పెద్దశంకరంపేట, జూన్ 30 (సిరి న్యూస్)** : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూసాపేట ప్రధానోపాధ్యాయులు శ్రీ నీలకంటి విజయకుమార్ పదవి విరమణ అభినందన సభకు హాజరైన జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ మాట్లాడుతూ, నీలకంటి విజయకుమార్ సార్ సుమారు 40 సంవత్సరాల పాటు ఉపాధ్యాయులుగా ఎందరో విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని, అదేవిధంగా ప్రధానోపాధ్యాయులుగా, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా, మండల నోడల్ ఆఫీసర్ గా పలు రకాల విధులను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి. వెంకటేశం. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు, మండల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లకల సాకారం చేస్తా

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :**అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల కల సహకారం చేస్తానని స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావ్ అన్నారు. సోమవారం నాడు జిల్లా పరిధిలోని చిన్న శంకరంపేట మండలంలో కొరివిల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి అనంతరం వ్యవసాయ రైతు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోరివిపల్లి తండాలో సేవాలాల్ మహారాజ్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని తెలిపారు. అనంతరం పొలాల్లో నాట్లు వేసే కూలీలతో సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల అందుతున్నాయా అని అడిగి జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులకు ఎటువంటి కొరత లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు, పాల్గొన్నారు.

## బైక్‌పై వస్తున్న భార్యాభర్తలను ఢీకొన్న కారు

- భార్య మృతి, భర్తకు గాయాలు



**మనోహరాబాద్, జూన్ 30 (సిరి న్యూస్) :**బైక్ పై వస్తున్న భార్యాభర్తలను కారు ఢీకొనగా భార్య అక్కడికక్కడే మృతిచెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన సోమవారం తూప్రాన్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. దీంతో మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన దాసరి రమేష్ ముదిరాజ్ అతని భార్య స్వప్న 29 లు మీనాజీపేటకు వెళ్లి తిరిగి కూచారం వైపు బైక్ పై వస్తుండగా వెనుక నుండి అతివేగంగా వచ్చిన బ్రీజా కారు ఢీ కొట్టింది. దీంతో స్వప్నకు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. భర్త రమేష్ కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# పౌరహక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి



**పెద్దశంకరంపేట, జూన్ 30 (సిరి న్యూస్) :** సమాజంలో ప్రతి ఒక్కరు పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పౌర హక్కులకు భంగం కలిగించడం చట్టరీత్యా నేరం అన్నారు.. గ్రామాలలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్.. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

• జిల్లా విద్యాధికారి, డాక్టర్ రాధా కిషన్



**చేగుంట జూన్ 30 (సిరి న్యూస్):** చేగుంట మండల పరిధిలోని చందాయిపేట చందాయిపేట ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయురాలు కంచర్ల అజిత, పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల నుండి ఉపాధ్యాయురాలుగా సేవలందించడమే కాకుండా, పిల్లలకు ఆర్థిక సాయం, చేయడం కూడా చాలా సంతోషమని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, తీర్చిదిద్దడంలో, ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, మండల విద్యాధికారి నీరజ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష, వివిధ సంఘాల జిల్లా,మండల నాయకులు, ఉపాధ్యాయులు, చల్లా లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి , రాజగోపాల్ గౌడ్, వరాల నర్సింలు, విఠల్ రెడ్డి, రంగా రెడ్డి, జనార్ధన్ రెడ్డి,రావుల వెంకటేష్, మనోహర్ రావు, పెంటా గౌడ్, కృష్ణమూర్తి, నరసింహ రావు, బాల పోచయ్య, తిరుపతి రెడ్డి, చల్లా రామకృష్ణ, పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

• తహసీల్దార్ మల్లయ్య, ఎస్సై శంకర్



**అల్లాదుర్గం, జూన్ 30 (సిరిన్యూస్):** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ మల్లయ్య, ఎస్సై శంకర్ లు అన్నారు. సివిల్ రైట్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ముసలాపూర్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించబడ్డాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హక్కులతో పాటు విధులు కూడా చాలా ముఖ్యమని, చట్ట ప్రకారం ప్రతి ఒక్కరు నడవాలని చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజలందరూ సమానులేనని, కుల మత, వర్ణ భేదం లేకుండా ప్రజలు కలిసి మెలిసి ఉండాలని అంటరానితనాన్ని రూపుమాపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటయ్య, ఆర్ ఐ శరణప్ప తదితరులున్నారు.

# రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించింది

• షేక్ కరీం



**నార్సింగి, జూన్ 30 (సిరి న్యూస్):** కుల వివక్ష అమానుషం, చట్ట రీత్యా నేరమని స్థానిక తహశీలార్ షేక్ కరీం అన్నారు. సోమవారం షేక్ కరీం ఆధ్వర్యంలో మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి మాసం నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరుపుతామని, ఇందులో ప్రజలకు రాజ్యాంగం లో వారికి కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. షేక్ కరీం మాట్లాడుతూ మనుషులు అందరూ సమానమని, కుల వివక్ష సరి కాదని, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కును కల్పించిందని అన్నారు. ఒకప్పుడు మన దేశం లో భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి వారికి కూడా వివక్ష తప్పలేదని అన్నారు. కానీ ఇప్పుడు ప్రజలు చైతన్యవంతం అయ్యారని, పరిస్థితులు మారాయని, ఇది శుభ పరిణామమని అన్నారు. ప్రతీ ఒక్కరూ తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ మాట్లాడుతూ కుల వివక్ష చట్ట రీత్యా నేరమని, వివక్ష చూపిన వారి పై చట్ట పరమైన అట్రాసిటీ కేసులను నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, రెవెన్యూ సిబ్బంది, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, చేప్యాల బాలాజీ, శ్రీరామ్, మల్లేశం, గ్రామస్తులు గజవెల్లి రాములు, తాళ్ల బాలా గౌడ్, చేప్యాల బాబు పాల్గొన్నారు.

# పోక్సో కేసు భయంతో ఆత్మహత్యాయత్నం



**శివంపేట్ జూన్ 30 (సిరి న్యూస్) :** ఫోక్సో కేసులో ఉరిశిక్ష పడుతుందేమో అనే భయంతో సెల్ఫీ వీడియో తీస్తూ, ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన పానగారి సుధాకర్ గత రెండు సంవత్సరాల క్రితం మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేయడంతో ఫోక్సో కేసు నమోదు అయ్యింది. జైలుకు వెళ్లి వచ్చాడు. అనంతరం కేసు ట్రయల్ కు రావడంతో ఉరి శిక్ష పడుతుందేమో అని భయంతో సోమవారం నర్సాపూర్ శివారులో సెల్ఫీ వీడియో తీస్తూ గడ్డి మందు తాగాడు. ఆ వీడియోను తన అన్నతో పాటు స్నేహితులకు షేర్ చేయడంతో వెంటనే అక్కడికి చేరుకుని సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. సుధాకర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే తాను ఏ తప్పు చేయలేదని, తన పిల్లలను తలుచుకుంటే ఏడుపొస్తుందని, చనిపోయే ముందు కూడా అంతా నిజమే చెబుతున్నానని సెల్ఫీలో పేర్కొన్నాడు. తనకు చనిపోవాలని లేదని, అందరికీ దూరమవుతున్నందుకు బాధగా ఉందని తెలిపారు. ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

• సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి



**మనోహరాబాద్, జూన్ 30 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని రామాయపల్లి గ్రామంలో ఉన్న మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలక్షన్ రెడ్డి నివాసంలో ఎలక్షన్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డిల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మనోహరాబాద్ మాజీ సర్పంచ్, బిజెపి నాయకుడు ఐలయ్య లతోపాటు పలువురు బిజెపి, టిఆర్ఎస్ పార్టీలో చెందిన నాయకులు తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ నర్సారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి చేసుకున్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను ఆ పార్టీలో ఉన్న నాయకులతోపాటు ప్రజల సైతం నమ్మడం లేదని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందుతారని తెలిపారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వెంకటేష్ యాదవ్, రవి యాదవ్, సాయిబాబా, రాములు ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల వైస్ అధ్యక్షుడు యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల రాజు యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**సిద్దిపేట జిల్లా, జూన్ 30 (సిరి న్యూస్) :** ప్రతీ లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని 37వ వార్డు కౌన్సిలర్ సాకి బాలలక్ష్మి ఆనంద్ తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా ముగ్గు పోయడం జరిగింది. ఇండ్ల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ కు, జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి, పొన్నం ప్రభాకర్ కి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# పదవీ విరమణ చేస్తున్న వారి సేవలు మరువలేనివి

- శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి
- పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట జిల్లా, జూన్ 30 (సిరి న్యూస్) :** పదవి విరమణ చేస్తున్న వారి సేవలు ఎన్నటికీ మరువలేమని, అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు. సోమవారం పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం చేపట్టారు. సిద్దిపేట కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుందని, ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తూ..రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని,పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, నరసింహులు, సదానందం, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త టెక్నాలజీతో సెల్‌ఫోన్ల రికవరీ

- ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన సీపీ అనురాధ

**సిద్దిపేట జిల్లా, జూన్ 30 (సిరి న్యూస్) :** సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించినా వెంటనే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) లో డాటా నమోదు చేస్తే ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు. ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగినా,ఎక్కడైనా పడిపోయినా వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలనే విషయం పై అవగాహన కల్పించాలని సూచించారు. ఫోన్లు దొరికిన బాధితులు ఆనందం వ్యక్తం చేసి మాట్లాడుతూ..పోయిన ఫోన్లు మళ్లీ దొరకదనుకున్నాము..కానీ సిద్దిపేట పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి, ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి పోలీస్ కమిషనర్ కి,పోలీస్ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్,ఏసీపీలు రవీందర్ రెడ్డి,నరసింహులు, సదానందం, రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్,శ్రీధర్ గౌడ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్,సీఈఐఆర్ మానిటర్ మహిళ కానిస్టేబుల్ స్వప్న,ఐటీ సెల్ సిబ్బంది స్వామి,రాజిరెడ్డి,హరీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలి

- సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు




**సిద్దిపేట జిల్లా, జూన్ 30 (సిరి న్యూస్) :** పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించి, తమ వంతు సహాయాన్ని అందించాలని పట్టణ మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. మొదట ఎజెండాలో పొందు పరచినటువంటి పదమూడు అంశాలకు పాలకవర్గం సభ్యులు తమ ఆమోదాన్ని తెలియజేసారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో కొన్ని వార్డులలో పారిశుద్ధ్య పనులను సిబ్బంది సక్రమంగా నిర్వహించడం లేదని చైర్పర్సన్ దృష్టికి తీసుకురాగా.. వెంటనే అటువంటి వార్డులలో సంబంధిత వార్డు ఆఫీసర్లు పర్యటించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు-సిద్దిపేట పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుకి తోడుగా పట్టణ కౌన్సిలర్లలందరూ పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి,పెండింగ్ లో ఉన్న నిధులు మంజూరు చేయడంలో జిల్లా మంత్రి పొన్న ప్రభాకర్ ని,జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ స్వామిని కలిసి నిధులు మంజూరు అయ్యేవిదంగా కోరాలన్నారు. దీనికి గౌరవ సభ్యులందరు తమ ఆమోదాన్ని తెలియజేశారు. కౌన్సిల్ ఏజెండాలో పొందుపరిచిన అంశాలన్నింటిని సిద్దిపేట మున్సిపాలిటీ నూతనంగా విచ్చేసినటువంటి మేనేజర్ శ్రీనివాస్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు,కోఅప్షన్ సభ్యులు, మున్సిపల్,ఎలక్ట్రిసిటీ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూలై 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని, కావున పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మహాన్యూస్‌పై దాడికి జర్నలిస్టుల నిరసన

- కలెక్టరేట్‌లో టీయూడబ్ల్యూజే వినతిపత్రం



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :** హైదరాబాదులోని మహా న్యూస్ కార్యాలయం పై దుండగుల దాడిని సంగారెడ్డి జిల్లా జర్నలిస్టు తీవ్రంగా నిరసించారు సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పార్టీలు ఏవైనాప్పటికీ, వ్యక్తులు ఎవరైనప్పటికీ మీడియాపై దాడులు సరికాదని అన్నారు ప్రజాస్వామ్యానికి గొంతుకగా ఉన్న మీడియా గొంతును నొక్కాలి అనుకోవడం సమంజసం కాదని పేర్కొన్నారు మహా న్యూస్ లో ఏదైనా ఇబ్బందికరమైన విషయం వచ్చి ఉంటే దానికి నిరసన తెలిపే మార్గాలు అనేకం ఉన్నాయని చెప్పారు పాషవికంగా కర్రలతో రాళ్లతో దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని చెప్పారు ఇలాంటి దాడుల వల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని ప్రశ్నించే గొంతుకు ప్రమాదం జరుగుతుందని అన్నారు ప్రజాస్వామిక వాదిలంతా ఇలాంటి దాడులను ఖండించాలని కోరారు ఈ విషయంలో జర్నలిస్టులమంతా ఐక్యంగా పోరాడుతామని తెలిపారు తమ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఉపాధ్యక్షుడు పైసల్ సూచన మేరకు మునుముందు మరిన్ని ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, రాష్ట్ర హౌసింగ్ సభ్యుడు అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్ధిఖ్, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, ఇతర నాయకులు శ్రీనివాస్ మల్లేశం, విల్సన్, ప్రభు, పాండు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. కాపాడుకుంటామని ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామని కాపాడాలని ఈ సందర్భంగా జర్నలిస్టులు నినాదాలు చేశారు.

# ప్రపంచంలో భారత్ ప్రతిష్టను దిగజారుస్తున్న మోడీ

- విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రపంచంలో భారత్ పరువు ప్రతిష్ఠతలను మంటగ్నల్పుతుందని, ప్రధాని మోడీ ట్రంప్ బెదిరింపులకు జీ హుజూర్ అంటున్నాడని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య ఘాటుగా స్పందించారు. ఒకప్పుడు భారత దేశానికి అలీనోద్యమాన్ని నడిపిన చరిత్ర ఉందని, మోడీ ప్రధాని అయ్యాక భారత్ పరువును పల్చన చేస్తున్నాడని దుయ్యబట్టారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్-పాకిస్తాన్ మద్య కాల్పుల విరమణ విషయంలో తాను బెదిరించడం వల్లనే రెండు దేశాలు రాజికి వచ్చాయని ట్రంప్ ప్రకటన చేయడంతో భారత్‌కు మర్యాద లేకుండా పోయిందన్నారు. అదే విధంగా అమెరికా నుండి భారత్ విద్యార్థులను చేతులకు సంకెళ్లు వేసి తరిమేసిన విషయంలోనూ మోడీ ట్రంప్‌తో మాట్లాడకుండా ఆయనతో చర్చలు జరిపి అధానీపై కేసులు పెట్టకుండా మాట్లాడుకున్నాడని పేర్కొన్నారు. సరుకుల దిగ్నుమతి విషయంలోనూ ఇండియా పన్నులు తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేస్తే మోడీ ఆటోమెబైల్స్ వస్తులపై దిగ్నుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల భారత రైతాంగ్నంపై భారం మోపబడిరదన్నారు.
పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభం పేరిట నిర్వహించిన ప్రభుత్వ అధికారిక సభను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తమ పార్టీ రాజకీయ వేదికగా మార్చుకుని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సభబు కాదని ఎస్. వీరయ్య విమర్శించారు. పసుపు బోర్డును మూడు సార్లు ప్రారంభించండం విడ్డూరంగా ఉందన్నారు. ఫిబ్రవరిలో ఆన్‌లైన్‌లో కేంద్ర మంత్రి ప్రారంభించాడని, ఇటీవలే అద్దె భవనంలో ఒకసారి తాజాగా ఆదివారం సొంత భవనంలో ప్రారంభించడం ఏమిటన్నారు. అలాంటప్పుడు పసుపు బోర్డు ప్రారంభం కాదని, అది నూతన భవన ప్రారంభోత్సవం మాత్రమే అవుతుందన్నారు. ప్రధాని మోడీ కూడా వందేభారత్ రైల్‌ను అనేక సార్లు ప్రారంభించాడన్నారు. 11 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వానికి పసుపు బోర్డు గ్నుర్తుకు వచ్చిందని, ఇన్నాళ్లు రైతులు చేసిన పోరాట ఫలింగానే బోర్డు వచ్చిందన్నారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను కలగాపులగ్నం చేసి రాజకీయ లబ్ధిపొందాలనుకోవడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సింహులు, జిల్లా కమటీ సభ్యులు కృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :** అఖిల భారతి విద్యార్థి పరిషత్ ఏబీవీపీ సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో శ్రీచైతన్య హై స్కూల్లో అక్రమంగా అమ్ముతున్నటువంటి పుస్తకాలు, నోటుబుక్కులు, డైరీలు సిస్ చేపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజు మాట్లాడుతూ అనుమతి లేకుం డా నడుపుతున్నటువంటి స్కూల్, మౌలిక సదుపాయాలు లేకున్నా, అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని, కేవలం అడ్మి షన్ల కోసం ప్రైవేటు యాజమాన్యాలు తల్లి దండ్రు లను ఇబ్బంది పెడుతున్నారు అని అదేవిధంగా బుక్స్, బెల్టు, బ్యాచ్ పాఠశాలలో అ మ్ముతూ విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థుల ను తల్లిదండ్రుల ను తీవ్ర ఇబ్బందిగా గురిచేస్తున్నారు అని అన్నారు. సరస్వతి నిలయాలుగా ఉండవలసిన పాఠశాలలను వ్యాపార కేంద్రా లుగా నడిపిస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని మండిపడ్డారు. పేద మధ్యతరగతి విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలు తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్నాయి. వెంటనే స్థానిక ఎంఈఓ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి మహేష్, మణికంఠ, సౌజిత్, సంపత్ పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 అర్జీలు అందాయని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. పిడి హౌసింగ్ 8, ఆర్ సి ఓ 3, ఎంప్లాయిమెంట్ 3, ఎంపీడీవో 1, మున్సిపాలిటీ 7, రెవెన్యూ 23 , డిఆర్డిఓ 3, మొత్తం 48 అందాయని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, అధికారులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొండాపూర్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ, ఎస్ఐని కలిసిన వికలాంగ సంఘాలు



**కొండాపూర్, జూన్ 30 (సిరి న్యూస్) :** కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సి ఐ సుమన్ కుమార్, సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ ఐ) కె సోమేశ్వరిని వెన్నెముక గాయ వికలాంగుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్, సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ జి ప్రవీణ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ వెంకటేష్ మర్యాదపూర్వకంగా సోమవారం నాడు కలిశారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం తరపున నూతన అధికారులకు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ సుమన్ కుమార్ మాట్లాడుతూ వీల్ చైర్ వినియోగదారులతో పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే వికలాంగులకు అనుగుణంగా ఉండేందుకు ర్యాంపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కొండాపూర్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు పోలీస్ శాఖతో పూర్తి సహకారం అందిస్తామని షఫీ అహ్మద్ ఈ సందర్భంగా తెలియజేశారు. నూతన సి ఐ, ఎస్ ఐ కొండాపూర్ ప్రాంతంలో తమ సేవలను సమర్ధవంతంగా అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



కొండాపూర్ మండలం తేర్‌పోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు భూమి పూజా చేసి ప్రొసిడింగ్ కాపీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చేర్మెన్ ప్రభు, మార్కెట్ కమిటీ చేర్మెన్ సడాకుల కుమార్, ఎంపీడీఓ, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు ,నాయకుల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. **కొండాపూర్ (సిరి న్యూస్):**



# బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో వెలుగులు



- కాంగ్రెస్ హయాంలో చీకట్లు
- కేసీఆర్ అభివృద్ధి చేయలేదంటే ప్రజలు తరిమి కొడతారు
- కార్యదర్శికి కాదు మెమో.. పంచాయతీరాజ్ మంత్రికి ఇవ్వాలి
- విలాసవంతంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు.. అగ్గిపెట్టెలా ఇందిరమ్మ ఇండ్లు
- గ్రామాల్లో పారిశుధ్య లోపం పట్టించుకోని ప్రభుత్వం
- ప్రభుత్వం వెంటనే చెత్త టాక్టర్లను పునరుద్ధరించాలి.
- వచ్చే ఎన్నికల్లో బీసీ 42% రిజర్వేషన్ ఇవ్వాలి ,ఎస్టి ఎస్సి వర్గీకరణ జరగాలి.
- ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం.
- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ఎంపీడీవో కార్యాలయం ముట్టడి
- కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

**కౌడిపల్లి జూన్ 30 (సిరి న్యూస్)** గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ పాలనలో గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసి గ్రామాలు అభివృద్ధి చేస్తే గ్రామాలన్నీ వెలుగులతో నిండిపోయాయని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలన్నీ చీకటిమయమయ్యాయనిగ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కనీసం పంచాయతీ ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం నడుస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు . సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన చెత్త ట్రాక్టర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ, నిరసన ,ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు .ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బి ఆర్ ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు కేసీఆర్ హయాంలో వెలుగులతో నిండిన గ్రామాలు నేడు చీకటి తో అలుముకున్నాయని మండిపడ్డారు. గాంధీజీ కలలుగన్న గాంధీ స్వరాజ్యం సాధించే దిశగా గ్రామాల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి పేరున కోట్ల నిధులు విడుదల చేసి గ్రామాల పరిశుభ్రత పచ్చదనం కోసం చెత్త సేకరణకు ట్రాక్టర్లను, నీటి కోసం ట్యాంకర్లను, ఆహ్లాదం కోసం హరితహారం, పచ్చదనం కోసం ప్రకృతి వనం గత ప్రభుత్వం ట్రాక్టర్లను పంచాయతీలకు అందిస్తే నేడు దాంట్లో డీజిల్ పోయలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడితే దాన్నీ అర్థం చేసుకోకుండా వక్రీకరించి పాలన అనుభవం లేకుండా కాంగ్రెస్ నాయకులు ఇష్టారితిగా మాట్లాడడం విడ్డూరమన్నారు. గ్రామంలో చెత్త పేరుకుపోయిందని గ్రామస్తులు మాజీ మంత్రికి కి విన్నవిస్తే అది జీర్ణించుకోలేక పంచాయతీ కార్యదర్శి కి మెమో ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు .మెమో ఇవ్వాల్సింది పంచాయతీ కార్యదర్శి కాదని నిధులు ఇవ్వకుండా చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి మేమో ఇవ్వాలన్నారు. పంచాయతీలను నడపలేక కార్యదర్శులు, ఇన్చార్జీలు అప్పుల పాలయ్యారని నేడు దిక్కుతోచని స్థితిలో వారున్నారని అన్నారు .వెంటనే పంచాయతీ నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి కోసం ఎస్టి సబ్ ప్లాన్ కింద 15 లక్షల రూపాయలు మంజూరు చేశారని ఆ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు లేక వేలవేల బోతున్నారని సిబ్బంది సంతోషంగా ఉంటే పాలన బాగున్నట్టే అని అన్నారు . నాడు కెసిఆర్ నిరుపేదలు దర్జాగా ఉండాలని ఉద్దేశంతో విలాసవంతమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కుబడిగా అగ్గిపెట్టెలా ఉండే ఇండ్లను నిర్మిస్తుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి బిసి 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఎస్టిఎస్సి వర్గీకరణ జరపాలన్నారు .కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని భయపడే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుంది ముసుళ్ల పండుగ అన్నారు. వెంటనే గ్రామాలలో ట్రాక్టర్లను పునరుద్ధరించి చిత్త సేకరణ చేపట్టాలని, పేరుకుపోయిన మురికి కాలువలు చెత్తాచెదారం తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ విస్మరించిందన్నారు. ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. పెంచిన పింఛన్ తులం బంగారం గృహ జ్యోతి పూర్తిస్థాయిలో రుణమాఫీ మహిళలకు స్కూటీ ఇలా ఎన్నో పథకాలకు ఎగనామం పెట్టిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రామగౌడ్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వం టాక్టర్ ట్యాంకర్ ద్వారా గ్రామాలు పరిశుభ్రం చేసి ప్రజల అవసరాలను తెరిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందన్నారు. వర్షాకాలం లో గ్రామాల్లో ఇప్పటికే చెత్త మురికి కాలువలు నిండిపోయాయని ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి చిత్త సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీం,సత్యం, మండల సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి ,అమర్ సింగ్ రాథోడ్, సారా కిషోర్ గౌడ్ ,మాజీ ఎంపీపీ రాజు నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్ కుమార్ ,మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి,బండ సాయ గౌడ్, ఎల్లం, సంజీవ్, సత్తయ్య మనోహర్ రెడ్డి ,కాంతారావు,పురుషోత్తం, శ్యాంసుందర్రావు, సుధాకర్ , దూద్యా నాయక్ ,నర్సింలు, యువ నాయకులు పోల నవీన్ కుమార్ ,గొల్ల రవి ,మంగలపర్తి సందీప్ ,బెస్త అనిల్ కుమార్, నాయకులు సంజీవ్, మాణిక్య రెడ్డి,శంకర్, శేఖర్ ,మధు గౌడ్ సత్యనారాయణ రెడ్డి ,గౌ రెడ్డి సంతోష్ గౌడ్, మర్రి శ్రీను సోషల్ మీడియా కోఆర్డినేటర్ సార ప్రతాప్ గౌడ్ , రవి సాగర్, శంకర్ నాయక్, వెంకన్న,నాయకులు కుత్బుద్దీన్, యదుల్. పోచ గౌడ్, రాయగిరి గౌడ్, మాధవరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతికి వీడ్కోలు



**ఆందోల్ జూన్ 30 (సిరి న్యూస్) :** ఆందోల్-జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి బదిలీపై వెళ్తున్నారని శాలువతో మాజీ కౌన్సిలర్లు చైర్మన్ సన్మానించారు . అంతే కాకుండా మున్సిపల్ సిబ్బంది డ్వాక్రా గ్రూప్ మహిళలు, శాలువలతో సన్మానించి, నూతన కమిషనర్ రవీందర్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు ఇక్కడ పని చేశాను ఎంతో ఆనందంగా ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాను. ఇలాంటి ప్రేమ ఎప్పటికీ నేను మర్చిపోను అని తిరుపతి అన్నారు. కార్యక్రమంలో నూతన మున్సిపల్ కమిషనర్ ఏ.రవీందర్, ఏఈ శ్రీకాంత్,ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి, శానిటైజర్ ఇన్స్పెక్టర్ వినయ్ , టిఎంసి భిక్షపతి, మహేందర్ ,నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ వైస్ చైర్మన్ మ్యతరి ప్రవీణ్ కుమార్ (డేవిడ్), మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ డకూరి శివ శంకర్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ళ రేఖ ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ నాని నాగరాజు, మాజీ కౌన్సిలర్ రంగసురేష్, మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ పులుగం గోపాల్, మాజీ కౌన్సిలర్ షేఖిల్, మాజీ కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ చేందర్, పిట్ల లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా గ్రూప్ మహిళలు, ఆర్పీలు రొయ్యాల అనిల్, శివకాల, జ్యోతి, అంభిక మణి, నాగమణి, అనిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

- భూమి పూజచేసి ముగ్గు వేసిన కాంగ్రెస్ నాయకులు



**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** వేగంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం టిపిసిసి జనరల్ సెక్రెటరీ తో పాజి అనంత కృష్ణ సంగారెడ్డి పట్టణ 15 వ వార్డు రాజంపేటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నారం ప్రశాంత్, కటకం రాజు, శ్రీను ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు, భూమి పూజ చేసి ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ తో పాజి అనంత కృష్ణ పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇళ్ల నిర్మాణం పథకం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వేగంగా జరుగుతుందని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి సొంత స్థలంలో ఇందిరమ్మ ఇల్లు ప్రతిష్ఠాత్మకంగా ఈ పథకాన్ని ముందుకు తీసుకెళుతుంది. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో సమాన ప్రాధాన్యతను ఇస్తూ మొదటి విడతల్లో 4,16,500 ఇల్లు మంజూరు చేశారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు కేటాయించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సమీక్షిస్తూ ఈ నెలలో వీలైనన్ని ఎక్కువ ఇండ్లను నిర్మాణం దిశగా సాగేలా దిశా నిర్దేశం చేస్తున్నారు. లబ్ధి దారుల ఎంపిక విషయంలో ఏలాంటి పొరపాట్లు కు తావివ్వకుండా ప్రక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు. పేదలకు ఆత్మగౌరవం కలిగించడమే కాకుండా వారికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు విశేషంగా దోహదపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా, ఈ పథకం చురుగ్గా కొనసాగుతోంది. ప్రభుత్వానికి సహకరిస్తూ జిల్లా కలెక్టర్లు, ఎంపీడీవోలు, తాసిల్దారులు, గ్రామ కమిటీ మెంబర్లు, కలిసికట్టుగా క్షేత్రస్థాయిలో ప్రమాణాలు పాటిస్తూ పనులు కొనసాగిస్తున్నారు. దీనికి సహకరిస్తున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కూన సంతోష్, కంబాలపల్లి శ్రీనివాస్ కసనీ రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# 72గంటల కాలేజీల బంద్‌ను జయప్రదం చేయండి

- డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కాలేజీల
పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేష్




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :** పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని లక్ష్యంతో ఆనాటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి తర్వాత కాలంలో వచ్చిన ప్రభుత్వాలు కొర్రీలు వేస్తూ వచ్చాయి. మొదట్లో ర్యాంకుతో సంబంధం లేకుండా అందరికీ పూర్తి రియంబర్స్మెంట్ ఇచ్చిన ప్రభుత్వం ఆ తదనంతర కాలంలో వాటిని కొద్దిమంది విద్యార్థులకు ఇచ్చి, తర్వాత ఎగ్గొట్టే కార్యక్రమాలకు తెరలేపాయి. అందుకే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ర్యాంకుతో సంబంధం లేకుండా పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు పూర్తి రియంబర్స్మెంట్ చేయాలని పి డి ఎస్ యు డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా కాలపరిమితి పెట్టి ప్రతి సంవత్సరం పూర్తి రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ని విడుదల చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. నానోస్తు కాలేజీలను ప్రైవేటు యూనివర్సిటీలను రద్దుచేయాలి. వీటిలో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలి. ఉన్నత విద్యను మరింత పేద విద్యార్థులకు చేరువ చేయాలి. అందుకే పెండింగ్లో ఉన్న 7,200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జులై 2,3,4 తారీకుల్లో 72 గంటల బంద్కు పిలుపునిస్తుంది. ఈ బంద్ను జయప్రదం పదం చేయాల్సిందిగా విద్యార్థులను, తల్లిదండ్రులను డిగ్రీ, ఇంజనీరింగ్ అన్ని ప్రొఫెషనల్ కాలేజీల యాజమాన్యాలను కోరుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనిల్ ,సిద్దు, శ్రీకాంత్, ఎం ప్రవీణ్, బన్నీ సందీప్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ప్లాట్లు చేసి

# అమ్మడంపై ప్రజావాణిలో రభస



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండలంలోని నారాయణఖేడ్ శివారు 157 సర్వే నెంబరులో గల మండల ప్రజా పరిషత్తు కార్యాలయానికి 2 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా, అట్టి భూమిలో ప్లాట్లు చేసి అమ్మటం జరిగింది. కనీసం మండల ప్రజా పరిషత్తు కార్యాలయానికి బౌండరీ గోడ నిర్మాణం చేయుటకు కూడా ఖాళీ స్థలం లేకుండా అక్రమంగా ప్లాట్లు ఇవ్వడం జరిగింది. ఈ ప్లాట్ల విషయం లో గతంలో పని చేసిన అధికారులు, మున్సిపల్ చైర్మన్, కొంతమంది విలేకరులు కలిసి ఒక ప్లాట్ కు 3 లక్షల-5 లక్షలకు అమ్మటం జరిగింది. జిల్లా కలెక్టర్, ప్రభుత్వం అనుమతి లేకుండా ఇష్ట రాజ్యంగా ప్లాట్లు ఇవ్వడం జరిగింది. ఈ ప్లాట్ల పై ప్రభుత్వ అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణం చేస్తున్నారు. అక్రమంగా ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి ఒక్కో ప్లాట్ రూ.3 లక్షలు, రూ.5 లక్షలకు విక్రయించారని వారిపై చర్యలు తీసుకోమని వినతిపత్రం ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ అడిషనల్ కలెక్టర్ తో నారాయణఖేడ్ మాజీ ఎంపీపీ చాంది భాయ్ కుమారుడు బంజారా సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు కర్రే రమేష్ చౌహన్ వాగ్వాదానికి దిగారు. 2024 జనవరి 31 వ తేదీన అక్రమాల పై వినతి పత్రం అందించిన చర్యలు తీసుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ ప్లాట్లలో ఎలాంటి అనుమతులు లేకుండానే ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో అతనిని పోలీసులు ప్రజావాణి కార్యక్రమం నుండి బయటకు తీసుకెళ్లి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

# దుండగులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



**హత్నూర, జూన్ 30 (సిరి న్యూస్) :** మహాన్యూస్ కార్యాలయం పై దాడి చేసిన దుండగులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హత్నూర తాసిల్దార్ ఫర్హీన్ షేక్ కు సోమవారం హత్నూర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ వ్యక్తులు ఎవరైనా మీడియాపై దాడులు చేయడం సరికాదని, ఏదైనా ఇబ్బందికరమైన విషయం వచ్చి ఉంటే దానికి నిరాసన తెలిపే మార్గాలు అనేకం ఉన్నాయని , కర్రాలతో రాళ్లతో దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని , ఈ విషయంలో జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడుతా మని తెలిపారు . ఈ కార్యక్రమంలో అన్వర్ హుస్సేన్, చింత దుర్గయ్య, వెంకటేష్, ప్రభాకర్, పోచా గౌడ్, వీరేశం,జావేద్,రమేష్,అబ్దుల్లా పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.